క్లుప్తంగా

ఐటీడీఏ పీఓకు 'చిత్ర'కానుక



ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్‌కు చిత్రపటాన్ని అందజేస్తున్న శ్రీనివాసరావు, డీఈఓ

కురుపాం/జియ్యమ్మవలస: జియ్యమ్మవలస మండలం రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న రుగడ శ్రీనివాసరావు ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్ చిత్రాన్ని వేశారు. నూతన సంవత్సరం సందర్భంగా దాన్ని పీఓకు బహూకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్రాన్ని చూసి పీఓ చాలా సంతోషించారు. శ్రీనివాసరావును అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

కురుపాం: మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన పలు విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆగూరు రామారావు, పాటిమీద కుమారస్వామి, కార్యదర్శి కాదా అశోక్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొదంగోళ్ల గౌరీశంకరరావు ఆధ్వర్యంలో బియ్యం, పప్పు దినుసులు, నూనె, తదితర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు జగదీష్, శాంతరాజు, శివ, మరడాన చినబాబు, సింహాద్రి ప్రశాంత్, అమ్మనబోలు రమేష్, చిప్పాడ గోపి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న అప్పలరాజు

భామిని: మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు ఆదివారం సమావేశమై వివిధ సమస్యలపై చర్చించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తోందని, కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తోందని కార్మికుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు మంతెన అప్పలరాజు ఆరోపించారు. అన్ని రంగాలకు సంక్షేమ పథకాలు మంజూరు చేసిన ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోలేదని సీపీఎం మండల కార్యదర్శి గొర్లె జగన్నాయకులు విమర్శించారు. రాష్ట్ర ప్రగతికి శ్రమిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఆదుకోవాలని సీఐటీయూ నాయకుడు జి.ప్రసాదరావు డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు భీమసింగి రామారావు, రీసు గజపతిరావు, సభ్యులు పాల్గొన్నారు.

పెన్నులు, పుస్తకాల వితరణ



పిల్లలకు పెన్నులు, పుస్తకాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ, తదితరులు

పాలకొండ రూరల్: మండలంలోని అన్నవరం గ్రామంలో ఉన్న అన్నపూర్ణ ట్రస్ట్‌లో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు వైస్ ఎంపీపీ వాకముడి అనిల్‌కుమార్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు వితరణగా అందించారు. ఆదివారం ఆశ్రమానికి వెళ్లిన ఆయన అక్కడ పిల్లలకు అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు. ఆశ్రమ నిర్వాహకులు గవర గురునాథరావు, తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల సేవాభావం



క్షతగాత్రురాలిని తమ కారులో ఆస్పత్రికి తరలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భామిని, సీతంపేట: వైఎస్సార్‌సీపీ నాయకులు సేవాభావాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గర్భిణిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేయడం ద్వారా ఆమె ప్రాణాలు కాపాడారు. పాలకొండకు చెందిన స్టాఫ్‌నర్స్ జ్యోతి బగ్గాబద్రిపాడు పీహెచ్‌సీలో నైట్‌డ్యూటీ చేసేందుకు వెళ్తుండగా..హడ్డుబంగి వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. రోడ్డుపై పడిఉన్న ఆమెను అటుగా వెళ్తున్న భామిని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు, ఎంపీటీసీ టింగ అన్నాజీరావు తమ కారులో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. క్షతగాత్రురాలు ఐదు నెలల గర్భిణి అని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



జియ్యమ్మవలస: పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పరీక్షిత్‌రాజు దంపతులు



పాలకొండ: విక్రాంత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు



వీరఘట్టం: ఎమ్మెల్యే కళావతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

ఊరూరా నూతనోత్సాహం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- కోటి ఆశలతో కొత్త ఏడాదికి స్వాగతం

నూతన సంవత్సరాది వేడుకలు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత యువత కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. 2022 సంవత్సరానికి గుడ్‌బై చెబుతూ 2023 కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువత ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆదివారం సందడిగా గడిపారు.



గుమ్మలక్ష్మీపురం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద నూతన సంవత్సరం వేడుకలు

చినమేరంగిలో సందడి..

జియ్యమ్మవలస: మండలంలోని చిన్నమేరంగిలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే రాష్ట్ర చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిపోయే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. వేడుకల్లో కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ ధీనమయ్య, కొమరాడ ఎంపీపీ శెట్టి శ్యామల, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, పార్టీ మండల కన్వీనర్లు మూడడ్ల గౌరీశంకరరావు, ద్వారపురెడ్డి జనార్దననాయుడు, పార్టీ నాయకులు లోలుగు నారాయణరావు, గూనగంజి చంద్రయ్య, మరడాన కిశోర్, అల్లు ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కళావతి ఇంటి వద్ద పండగ..

వీరఘట్టం: పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి స్వగ్రామం వండువలో ఆదివారం సందడి నెలకొంది. పాలకొండ, వీరఘట్టం, సీతంపేట, భామిని మండలాల నుంచి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే తేనేటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ కేడర్ అంతా వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలకమండలి సభ్యుడు పాలవలస రాజశేఖరం, ఎమ్మెల్సీ విక్రాంత్, జెడ్పీటీసీ సభ్యులు పాలవలస ఇందుమతి, పాలవలస గౌరీపార్వతిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ దమలపాటి వెంకటరమణ, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి లీలాప్రసాదరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కర్రి గోవిందరావు, వీరఘట్టం పట్టణ పార్టీ అధ్యక్షురాలు దిబ్బ లలితకుమారి, నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాలకొండ: మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పట్టణ ప్రధాన రహదారి జనసందోహంతో నిండిపోయింది.

వీరఘట్టం: మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు న్యూ ఇయర్ వేడుకలు ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. యువత కేక్‌లు కట్ చేసి కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. స్థానిక సీబీఎం, ఆర్సీఎం చర్చ్‌ల్లో కొవ్వొత్తులు వెలిగించి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కొమరాడ: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దనరావు, నాయకులు శెట్టి మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉత్తేజంతో పనిచేయాలి

గుమ్మలక్ష్మీపురం: నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతిధులంతా నూతన ఉత్తేజంతో పనిచేయాలని ఎంపీపీ కుంబురుక దీనమయ్య పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ మండంగి రాధిక, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు తదితరులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించడం ద్వారా ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.జగదీష్ కుమార్, పంచాయతీయ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



భామిని: కేక్ కట్ చేసి న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



కొమరాడ: ఎంపీపీ శెట్టి శ్యామలకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్సార్‌సీపీ శ్రేణులు, అధికారులు



వీరఘట్టం: సీబీఎం చర్చ్‌లో కొవ్వొత్తులు వెలిగించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న క్రైస్తవులు

ముందే వచ్చిన పండగ..

- పింఛన్ల పెంపుతో అవ్వాతాతల్లో ఆనందం
- ఈ నెల నుంచి రూ.2750 పింఛన్ అందజేత



సీతంపేట: రాజన్నగూడలో వృద్ధురాలికి పింఛను డబ్బులు అందిస్తున్న మాజీ ఎంపీపీ ఎస్.లక్ష్మి, ఎంపీటీసీ ఎస్.చంద్రశేఖర్, వలంటీర్ రాజయ్య



పాలకొండ: లబ్ధిదారుకు పింఛను డబ్బులు అందజేస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, తదితరులు

వీరఘట్టం, పాలకొండ, కొమరాడ, సీతంపేట: సంక్రాంతికి పదిహేనురోజుల ముందే గ్రామాల్లో పండగ కళ వచ్చేసింది. జనవరి నెల నుంచి పింఛను మొత్తాన్ని ప్రభుత్వం రూ.2750లకు పెంచడంతో పాటు కొత్తగా మరికొంతమందికి పింఛన్లు మంజూరు చేసింది. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఆదివారం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను డబ్బులు అందజేశారు. పెరిగిన పింఛను డబ్బులు అందుకున్న అవ్వాతాతల ముఖాలు చిరునవ్వుతో వెలిగిపోయాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తాన్ని ఏటా పెంచుతున్నారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.500 పెంచారు. తాజాగా మరో రూ.250లు పెంచడంతో పింఛన్ మొత్తం రూ.2,750లకు చేరింది. వీరఘట్టం మండలం వండవ గ్రామంలో వృద్ధులకు పెరిగిన పింఛను డబ్బులను ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అందజేశారు. అవ్వాతాతలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాసిన లేఖను చదివి వినిపించారు. వృద్ధులు, మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పాలకొండ పట్టణంలోని 4వ వార్డులో పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పెరిగిన పింఛను డబ్బులను అందజేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛను అందుతుందన్నారు. ప్రతిపక్షాలు దీనిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మొద్దని కోరారు.



కొమరాడ: విక్రంపురం సచివాలయం వద్ద కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న సర్పంచ్ శైలజ, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ తదితరులు

రైతు సమస్యలు పరిష్కరించాలి



సబ్‌కలెక్టర్ నూరల్ కమర్‌కు సమస్యలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భామిని: ధాన్యం కొనుగోలు, తరలింపులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు సబ్‌కలెక్టర్ నూరల్ కమర్‌కు ఫిర్యాదు చేశారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆదివారం సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వారు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ధాన్యం తూకంలో అదనంగా 4 కేజీలు వేస్తున్నారని, మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్‌లోడ్ చేయడం లేదని పార్టీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, ఎంపీటీసీ టింగ అన్నాజీరావు, వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు ఫిర్యాదు చేశారు. మండలంలోని మిగతా రైస్ మిల్లలకు బ్యాంక్ గ్యారెంటీలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకుంటే ఇతర ప్రాంతాలకు ధాన్యం తరలించే అవకాశం ఉండదని వివరించారు. స్థానిక రైస్ మిల్లులకే మండలంలోని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షుడు పాశర్ల రామారావు, పార్టీ నాయకులు పిరపక శ్రీను, గేదెల మోహన్ ఉన్నారు.

ఘనంగా రాజశేఖరం పుట్టినరోజు



రాజశేఖరానికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్, తదితరులు

పాలకొండ: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు పుట్టినరోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలకొండ, రాజాం, పాతపట్నం ఎమ్మెల్యేలు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.

విరగకాసిన చిక్కుడు



ఏపుగా పెరిగిన పెరటిచిక్కుడు పాదు

సీతంపేట: మండలంలోని జక్కరవలస గ్రామానికి చెందిన వెంకటరావు ఇంటి వద్ద ఉన్న పెరటిచిక్కుడు పాదు విరగకాసింది. ఈ చిక్కుడుకాయలను ఏరుకుని వచ్చి ప్రతీ సోమవారం జరిగే సంతలో విక్రయించడం ద్వారా వారానికి రూ.200 నుంచి రూ.300 వరకు ఆదాయం వస్తోందని రైతు తెలిపారు.

వేడుకగా సుదర్శన హోమం



చిలకలపల్లిలో హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

బలిజిపేట: మండలంలోని చిలకలపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుడు రాంబా బు ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని ఆదివా రం ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాద శి సందర్భంగా పంచలోహ అలంకరణ సుదర్శ న హోమాన్ని ఘనంగా చేశారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించి హోమాన్ని నిర్వహించినట్లు సింహాచలం దేవ స్థానం ఆగమ అధ్యాపకుడు శ్రీమాన్ గుంటూ రు జనార్దనాచార్యులు తెలిపారు. హోమం అనంతరం సహస్ర దీపారాధన భక్తులతో చేయించారు. ప్రజల దర్శనార్థం స్వామివారికి తిరువీధి నిర్వహించారు. కార్యక్రమంలో ఆల య ధర్మకర్త కె.రాంబాబు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.


బదిలీ అధికారులకు సత్కారం

సీతానగరం: తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా విధులు నిర్వహించి డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతిపై బదిలీ అయిన తాలపర్తి కిరీటి, సీనియర్ సహాయకుడిగా పదోన్నతిపై బదిలీ అయిన సీహెచ్ రాజేష్, రీసర్వే డీటీగా బాధ్యతలు చేపట్టిన చిట్టెమ్మను తహసీల్దార్ ఎన్వీరమణ ఆధ్వర్యంలో అధికార సిబ్బంది ఆదివారం సత్కరించారు. ఈ మేరకు తహసీల్దార్ ఎన్వీ రమణ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు అనివార్యమే అయినా విధి నిర్వహణలో వారు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలోడిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, ఆర్ఐ, వీఆర్వోల సంఘం నాయకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్ఏలు పాల్గొన్నారు.



డీటీ తాళపర్తి కిరీటిని సత్కరిస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ, డీటీ షేక్ ఇబ్రహీం

గోదాదేవికి వైభవంగా పూలంగి సేవ



పూజలందుకుంటున్న గోదాదేవి అమ్మవారు

సీతానగరం: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి ఆలయ అర్చకుడు పి.శ్రీనివాసార్యులు ఆధ్వర్యంలో భక్తులు ఆదివారం పూలంగిసేవ చేశారు. దూర ప్రాంతాలనుంచి మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులతో పాటు ధనుర్మాస మాలాధారులు పూలంగి సేవా కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ మేరకు దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు నిర్వాహకులు ప్రసాద వితరణ చేశా రు. సోమవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వారం తెరుస్తామని అర్చకుడు శ్రీనివాసాచార్యులు తెలియ జేశారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని భక్తులంతా ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఇళ్ల స్థలాలు త్వరగా అప్పగించండి

సాలూరు: పట్టణంలోని పలువురు అర్హులకు ఇంకా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాల్సిన నేపథ్యంలో వారికి ఇళ్లస్థలాలు అందించే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. ఈ మేర కు ఆదివారం పట్టణంలోని తన గృహానికి వచ్చిన డీఆర్‌ఓ వెంకటరావు, ఆర్‌డీఓ హేమలతలతో రాజన్నదొర మాట్లాడారు.

ఇళ్ల స్థలాల మంజూరు కోసం ఇటీవల నెలిపర్తి సమీపంలో చూసిన స్థలం కొను గోలుకు సంబంధించి చర్చించారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించా రు. సమస్యలు పరిష్కరించి, త్వరితగతిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందించాలని స్పష్టం చేశారు.

పేదలకు బియ్యం పంపిణీ

సాలూరు: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సాలూరు రామానుజన్ గణితక్లబ్ వ్యవస్థాపకుడు రంభ రజనీకాంత్, సత్యసాయికళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖామంత్రి పీడిక రాజన్నదొర చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సభ్యులు సత్యనారాయణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.